

# అద్వితీయుడు

## అంబేడ్కర్ స్మారకోపన్యాసాలు

## 1986 - 2013





• రాజశేఖరయ్య • చిన్నపరెడ్డి • రాఘవేంద్రరావు
• హరగోపాల్ • గోపాలగురు • నాందారయ్య
• గోపాలరావు ఎక్బోటె • కొత్తపల్లి పున్నయ్య
• చంద్రశేఖరరావు • వకుళాభరణం రామకృష్ణ
• మోతీలాల్ నాయక్ • ఎటిబి ప్రసాద్
• చక్రధరరావు • వియస్ ప్రసాద్ • రామస్వామి
• నరసింహారెడ్డి • జయశంకర్ • సత్యనారాయణ
• అఖిలేశ్వరి • తిరుపతిరావు • మురళీమనోహర్
• వేణుగోపాల్ • శివరామి • శ్రీనివాసులు
• సతీష్ చందర్

# అద్వితీయుడు

## డా॥ బి. ఆర్. అంబేడ్కర్ స్మారకోపన్యాసాలు

(1986 - 2013)

హైదరాబాద్ బుక్ ట్రస్ట్

డా॥ బి.ఆర్. అంబేడ్కర్ మెమోరియల్ ట్రస్ట్

ధర : రూ. 150
మొదటి ముద్రణ : ఫిబ్రవరి 2014
హక్కులు : డా॥ బి.ఆర్. అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్, హైదరాబాద్
ప్రతులకు, వివరాలకు : హైదరాబాద్ బుక్ ట్రస్ట్,
ప్లాట్ నెం. 85, బాలాజీ నగర్,
గుడిమల్కాపూర్, హైదరాబాద్ – 500 006.
ఫోన్ : 23521849
www.hyderabadbooktrust.blogspot.com

ముద్రణ : అనుపమ ప్రింటర్స్, గ్రీన్ వ్యూ, 126 శాంతినగర్,
హైదరాబాద్ – 28 ఫోన్ : 23391364, 23304194
Email: anupamaprinters@yahoo.co.in

# విషయ సూచిక


1. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక తత్వం 1
***ప్రొ॥ ఎ. ఎం. రాజశేఖరయ్య***

2. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ దర్శనం 15
***జస్టిస్ ఒ. చిన్నపరెడ్డి***

3. విద్య - దళిత విమోచనం : డాక్టర్ అంబేద్కర్ దృక్పథం 28
***ప్రొ॥ జె.వి. రాఘవేంద్రరావు***

4. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దృక్పథంలో 'స్త్రీ' 38
***ప్రొ॥ జి. హరగోపాల్***

5. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాధికారవాదం : దళిత ఉద్యమ సమస్య 50
***ప్రొ॥ గోపాల్‌గురు***

6. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ సమగ్రత 68
***జస్టిస్ గోపాల్‌రావు ఎక్బోటే***

7. డాక్టర్ అంబేద్కర్ సామాజిక న్యాయం 84
***జస్టిస్ కొత్తపల్లి పున్నయ్య***

8. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆర్థికాభివృద్ధి వ్యూహం - ప్రస్తుతాన్వయం 139
***ప్రొ॥ జి. నాంచారయ్య***

9. డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ, రాజకీయ బహుముఖ
ప్రజ్ఞను తెలిపే పదచిత్రాలు 167
***ప్రొ॥ ఆర్.వి.ఆర్. చంద్రశేఖరరావు***

10. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ : బౌద్ధమతం 187
***ప్రొ॥ వకుళాభరణం రామకృష్ణ***

11. 50 ఏళ్ళ స్వాతంత్ర్యం : భారత రాజ్యాంగ విజయాలు 198
***జస్టిస్ డాక్టర్ మోతీలాల్ బి. నాయక్***

12. డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ "ఆదేశిక సూత్రాల" ప్రాధాన్యం! 205
***డా॥ ఎ.బి.కె. ప్రసాద్***

13. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆర్థికతత్వం 213
***ప్రొ॥ కె. చక్రధరరావు***

14. విద్యావేత్తగా డా॥ బి.ఆర్. అంబేద్కర్ 223
***ప్రొ॥ వి.ఎస్. ప్రసాద్***

15. మానవ మర్యాద – డా॥ బి.ఆర్. అంబేద్కర్ 232

***జస్టిస్ కె. రామస్వామి***

16. ప్రపంచీకరణ – దళితులు 287

***ప్రొ॥ డి. నరసింహారెడ్డి***

17. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ – చిన్న రాష్ట్రాలు
డా॥ బి.ఆర్. అంబేద్కర్ అభిప్రాయాలు 295

***ప్రొ॥ కొత్తపల్లి జయశంకర్***

18. డాక్టర్ అంబేద్కర్ తాత్త్వికత – సాంఘిక మూలాలు 311

***ప్రొ॥ జి. సత్యనారాయణ***

19. డాక్టర్ అంబేద్కర్ – స్త్రీవాదం 331

***ఆర్. అఖిలేశ్వరి***

20. డాక్టర్ అంబేద్కర్ దృక్పథంలో అందరికీ అందే అభివృద్ధి 339

***ప్రొ॥ టి. తిరుపతిరావు***

21. సామాజిక సాధికారిత : భారతదేశంలో కులం, రాజకీయాలు, 349
అధికారం, అభివృద్ధి అంశాలపై ఒక పరిశీలన

***ప్రొ॥ కె. మురళీమనోహర్***

22. దళితులు – భూమి 384

***కె. ఆర్. వేణుగోపాల్, ఐ.ఎ.ఎస్.(రి)***

23. డాక్టర్ అంబేద్కర్ దృక్పథంలో భూమి సమస్య 396

***పి. శివకామి, ఐ.ఎ.ఎస్.(వి.ఆర్.ఎస్.)***

24. సమకాలీన భారతంలో కులం గతిశీలత – డాక్టర్ అంబేద్కర్ దృక్పథం 410

***ప్రొ॥ కె. శ్రీనివాసులు***

25. భారతీయ గ్రామం – డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పరిశీలన 422

***సతీష్ చందర్***

★ ఉపన్యాసకుల సంక్షిప్త పరిచయం 432

★ అనువాదకుల సంక్షిప్త పరిచయం 437

**1986**

# డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సామాజిక తత్వం

–ప్రొ॥ ఎ.ఎం. రాజశేఖరయ్య

*(డా॥ బాబాసాహెబ్ అంబేడ్కర్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్సు, కర్ణాటక విశ్వవిద్యాలయం, ధార్వార్)*

**ఉపోద్ఘాతం :**

ఎన్నో మలుపులతో, సుదీర్ఘమైన చరిత్రకల భారతదేశం ఎందరో సామాజిక, రాజకీయ తత్వవేత్తలకు జన్మనిచ్చింది. భారతీయ తత్వవేత్తలు, మేధావుల కొలువు కూటమిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, అత్యంత ప్రముఖమైన స్థానం ఆక్రమిస్తారనేది నిస్సందేహం. స్వయంగా చవి చూసిన చేదు అనుభవాలు, నిర్విరామ పుస్తక పఠనం, జనబాహుళ్యంతో తనకు గల విస్తారమైన సత్సంబంధాలు, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను, ముఖ్యంగా సామాజిక సమస్యలను ఆయన అవగాహన చేసుకోవడానికి, విశ్లేషించడానికి తోడ్పడడమే కాకుండా అవసరమైన సమ్యక్ దృక్పథాన్ని, సైద్ధాంతిక ఆధారాలను, ఆలోచనలో నైశిత్యాన్ని, 'సమగ్రతను' చేకూర్చాయి.

డాక్టర్ అంబేడ్కర్ రాజకీయ నాయకుడు, న్యాయశాస్త్ర కోవిదుడు, రాజ్యాంగ నిపుణుడు, జ్ఞానపిపాసి అయిన విద్యాధికుడు. దళితవర్గాల పక్షాన పోరాడిన ధీరుడు. ఇన్ని విశిష్ట లక్షణాలను కలబోసిన అరుదైన వ్యక్తిత్వం కల అంబేడ్కర్ స్మృతి, పీడిత జనుల మనోఫలకాలపై కలకాలం నిలిచివుంటుంది. అంబేడ్కర్ గురించి శ్రీ జోకిమ్ అల్వా ఇలా అంటారు "అంబేడ్కర్ గొప్ప పండితుడు. నిండైన విగ్రహంతో అందుకు తగిన నిశితమైన బుద్ధితో ఆయన ఎప్పుడైనా, ఎక్కడికైనా, ఏ చోటనైనా చొచ్చుకు పోగలరు."[1]

డాక్టర్ అంబేడ్కర్ వ్యక్తిత్వం చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది. "ఆయన అత్యంత ప్రతిభావంతుడైన విద్యావేత్త, జనప్రియుడైన న్యాయవాది, పాండిత్య ప్రకర్షగల విద్యాధికుడు, గొప్ప న్యాయశాస్త్ర కోవిదుడు. శక్తిమంతమైన రచనలు చేసిన రచయిత. పేరెన్నికగన్న రాజ్యాంగ నిపుణుడు."[2] మన దేశపు గొప్ప సామాజిక తత్వవేత్తలలో అంబేడ్కర్ ఒకరు. కుల వ్యవస్థ ఆరంభం, వృద్ధి, అది పనిచేసే తీరు, దాని దుష్పరిణామాలు మొదలైన

---

1. జోకిమ్ అల్వా : "మెన్ అండ్ సూపర్‌మెన్ ఆఫ్ హిందూస్థాన్" ఠక్కర్ అండ్ కంపెనీ లిమిటెడ్ 1943, పేజి 26
2. ఎ.యం. రాజశేఖరయ్య "బి.ఆర్. అంబేడ్కర్ : "ది పొలిటిక్స్ ఆఫ్ ఎమాన్సిపేషన్" : సింధు పబ్లికేషన్స్ : 1971. బొంబాయి : పేజీ 1.

అంశాలపై ఆయన భావాలు కొత్త ఆలోచనలను ప్రేరేపించి, కొత్త దృక్పథాన్ని ఆవిష్కరిస్తాయి. "శూద్రులు ఎక్కడివారు, అస్పృశ్యత ఎలా పుట్టింది. ఎలా వృద్ధిచెందింది" అనే అంశాలపై ఆయన కనుగొన్న విషయాలు ఆయన మేధాశక్తికి, ప్రతిభా పాటవాలకు తార్కాణంగా నిలుస్తాయి. అంబేడ్కర్ భారతదేశ సామాజిక చరిత్రను ఎంతో శ్రద్ధగా, లోతుగా అధ్యయనం చేసి ఆకళింపు చేసుకున్నారు. ఆ అవగాహనతోనే భారతీయ సామాజిక తత్వ సిద్ధాంతం అభివృద్ధికి ఆయన అమూల్యమైన కొత్త అంశాలను జోడించారు. భారతదేశ సామాజిక చరిత్రలో అగ్రకులాలవారిని "ఆకాశానికి ఎత్తెయ్యడం", నిమ్నకులాల వారిని "చిన్నచూపు చూసి అవమానించడం" తప్ప మరేమీ లేదని అంబేడ్కర్ అంటారు. స్వార్థపరులైన తాత్వికుల స్వప్రయోజనం కోసం కులవ్యవస్థ కృత్రిమమైన చీలికలు తెచ్చింది. అగ్రవర్ణాల వారికి ప్రయోజనకరమైన హోదాను కల్పించింది. సమాజంలోని నిమ్నకులాలను బానిసత్వంలోనికి ఎదుగుదలలేని జడత్వంలోనికి నెట్టివేసింది.

## డాక్టర్ అంబేడ్కర్ సామాజిక తత్వం

తాత్విక చింతన అనేది "ఏ విషయాన్నైనా కూలంకషంగా ఆలోచించి నిర్ధారించేందుకు పట్టుదలగా సాగే కృషి". అందువలన తాత్విక చింతనను సామాజిక, రాజకీయ తాత్విక చింతనలు మొదలైన విభాగాలుగా చూడడం, విభజించడం సాధ్యం కాదు. ఏదైనా ఒక అంశం అర్థవంతమైనది అని స్వయంగా నిర్ధారణ చేసుకోవడానికి వీలుగా ఆలోచనా పరులైనవారు తమ జీవితాలను బౌద్ధిక పరమైన క్రమశిక్షణలో పెట్టుకోవలసిన అవసరం నుండే ఈ తాత్విక చింతన పుట్టుకొస్తుంది. తాత్విక చింతన ఎప్పుడూ పరిపూర్ణమైనదిగా ఉండాలి. మానవ జీవితాలలోని ప్రతి అంశాన్ని అందుకు సంబంధించిన ప్రతి ఆలోచననూ పరిగణనలోనికి తీసుకోవాలి. ఈ నియమ పాలన అంబేడ్కర్‌కు కూడా వర్తిస్తుంది.

అందువల్ల ఏ సామాజిక తాత్విక చింతన అయినా తప్పనిసరిగా "సమాజ స్వభావాన్ని, సమాజ అస్తిత్వాన్ని నిర్దేశించే సూత్రాలను, సామాజిక జీవనాన్ని, కార్యాచరణను విశ్లేషించేందుకు ప్రయత్నం చేస్తూ సమాజాన్ని మొత్తం పరిశోధించేదిగా వుండాలి"[3] యావత్ సామాజిక జీవనానికి మనిషే మూలం. అన్ని సామాజిక కార్యకలాపాలు మనిషి వల్లనే ఆరంభమవుతాయి. అతడికి తనవైన లక్ష్యాలు, విలువలు వున్నాయి. మానవ జీవనానికి అంతిమగమ్యం ఏమిటనేది కనుగొనడమే సామాజిక తాత్విక చింతన ధ్యేయం, కర్తవ్యం. భారతీయ సామాజికత నేపథ్యంలో, డాక్టర్ అంబేడ్కర్ ఈ లక్ష్యసాధనకు పూనుకున్నారు.

తీక్షణమైన బుద్ధి, సామాజిక నాడిని పసిగట్టే నేర్పుగల అంబేడ్కర్ సంప్రదాయాలకు కట్టుబడి, ఛాందస భావాలను, మార్పు కంగీకరించని నైజాన్ని కలిగిన హైందవ సామాజిక

3. మెకంజీ జె.యస్. : ఔట్‌లైన్ ఆఫ్ సోషల్ ఫిలాసఫి

వ్యవస్థను, లోతుగా విశ్లేషించే ప్రయత్నం చేశారు. అంటరానివారిని నిరాశా, నిస్పృహలు ముప్పిరిగొనే దుస్థితికి నెట్టిన హైందవ సామాజిక వ్యవస్థ, మతాచారాలు అమానుషం, అశాస్త్రీయం, నిర్హేతుకమని అంబేద్కర్ విమర్శించారు. తత్ఫలితంగానే అంటరాని వారు అణగారిన, అసంఘటిత, బీద ప్రజలుగా మిగిలిపోయారు. ఈ పరిస్థితులే డాక్టర్ అంబేద్కర్ క్రూరమైన అంటరానితనం, ఆవిర్భావానికి, అభివృద్ధికి కల చారిత్రక ఆధారాలను కనుగొనేందుకు, కుల వ్యవస్థ గురించి, శూద్రుల గురించి పరిశోధించేందుకు ప్రేరేపించాయి. సామాజికంగా తమకుగల 'స్థాన' బలంతో క్రూరమైనవీ, అశాస్త్రీయతతో నిర్హేతుకమైనవీ, నమ్మశక్యంగానివైన సామాజిక మతాచారాలను రూపొందించి, షెడ్యూల్డు కులాల వారి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక జీవనంపై అమానుషంగా దాడిచేసిన అగ్ర వర్ణ హైందవ తత్వవేత్తల కుట్రను, నయవంచనను ఆయన సరిగా గుర్తించగలిగారు. వీరివల్లనే అంటరాని వారు యుగయుగాలుగా హైందవ సామాజిక జీవనంలో అణచివేతకు గురి అవుతూ వచ్చారు. అసంఘటిత వర్గంగా, బీదలుగా మిగిలిపోయి దారితోచక కొట్టు మిట్టాడుతున్నారు. బహుశా ఇందువల్లనే డాక్టర్ అంబేద్కర్ శూద్రులపైన, అస్పృశ్యతపైనా, కుల వ్యవస్థపైనా కొన్ని గ్రంథాలు రాశారు. ఆయన భాష్యం చెప్పిన కొన్ని ముఖ్య అంశాలు :

1. భారతదేశంలో కులం ఆవిర్భావం, అభివృద్ధి, పనిచేసే తీరు
2. కుల నిర్మూలన
3. శూద్రులెవరు? భారతీయ – ఆర్య సమాజంలో వారు చతుర్ధ వర్ణస్తులెందు కయ్యారు.
4. అంటరానివారు ఎవరు? వారు అంటరాని వారెందుకయ్యారు.
5. బుద్ధుడు – ఆయన ధమ్మ ప్రబోధం.

డా॥ అంబేద్కర్ అభిప్రాయాలు ఎంత సమంజసమైనవి, చరిత్ర బద్ధమైనవి, ఎంత కాలానుగుణమైనవి అనేది తెలుసుకోవాలంటే, ఆయన ప్రతిపాదించిన సిద్ధాంతాలను అధ్యయనం చేయడం తప్పనిసరి. సామాజిక శాస్త్రం, మానవశాస్త్రం, చదివే భారతీయ విద్యార్థులకు, సామాన్య పాఠకులకూ పైన చెప్పిన పుస్తకాల పఠనం అత్యావశ్యకం. ఎందుకంటే వాటి నుంచి కొన్ని అంశాలలో ఒక నిర్ధారణకు రావడానికి, వాటిలో చోటు చేసుకున్న పరస్పర వైరుధ్యాలను పరిష్కరించి, కొత్త సిద్ధాంతాలను రూపొందించడానికి ఇది అవసరం. ఇక ఇప్పుడు కింది అంశాలపై డాక్టర్ అంబేద్కర్ అభిప్రాయాలను పరిశీలిద్దాం.

### 1. చాతుర్వర్ణ వ్యవస్థ - అంబేద్కర్ :

ప్రాచీన భారతదేశంలోని భారతీయ ఆర్యసమాజం "చేసేపని – వారసత్వ" సూత్రాలు ఆధారంగా సమాజాన్ని "బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు" అనే నాలుగు తరగతులుగా

విభజించే వర్ణవ్యవస్థపై ఆధారపడినదనేది రూఢి అయిన వాస్తవం. చాతుర్వర్ణ వ్యవస్థ సామాజిక అంశాలపై కాక, ఆర్థిక అంశాలపై ఆధారపడినదని, అందువల్ల అది శ్రమ విభజనకు సంబంధించిన సమగ్ర ఆర్థిక సిద్ధాంతమని, ఆ కారణంగా, చాతుర్వర్ణ వ్యవస్థ శాస్త్రీయ మైనదని, చాలామంది సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయం. పి. హెచ్. ప్రభు[4] అభిప్రాయంలో చాతుర్వర్ణ వ్యవస్థలో వ్యక్తి స్థానం ఆయా మనుషుల స్వాభావిక ప్రవృత్తి (గుణం)ని బట్టి నిర్ధారితమవుతుంది. ఈ వాదనను ఎవరైనా ఖండించవచ్చు. సరైన విద్య, శిక్షణ లేదా తన అభిరుచులు ఏమిటో తెలుసుకునేందుకు, ఆ దిశగా తన ప్రతిభా పాటవాలను వృద్ధి చేసుకునేందుకు, ప్రతి వ్యక్తికి సమానావకాశాలు కల్పించగలిగే అనుకూలమైన సృజనాత్మక, సామాజిక వాతావరణం ద్వారా ఒకజాతి స్వభావం, నడవడిక, వ్యక్తిత్వాలకు ఒక ఆకృతి నిచ్చేందుకు, తీర్చిదిద్దేందుకు వీలుంది. కనుక ఏదో ఒక వర్గంలో లేదా కులంలో జన్మించారనే ప్రాతిపదికపై ఏ వ్యక్తి గుణశీలాదులను, ఏ జాతి గుణశీలాలను నిర్వచించడం గాని, నిర్ధారించడంగాని సాధ్యంకాదు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చాతుర్వర్ణ సిద్ధాంతాన్ని ఖండిస్తూ తన వాదననిలా కొనసాగించారు. 'చాతుర్వర్ణ వ్యవస్థ సమాజాన్ని కృత్రిమంగా విభజించడమే కాక, శ్రామికుల విభజనకు కూడా దారితీస్తుంది.' చాతుర్వర్ణ వ్యవస్థను అంబేద్కర్ 'ప్లేటో' ప్రతిపాదించిన ఆచరణ సాధ్యంకాని 'ఆదర్శ రాజ్యం'తో పోల్చారు. తనకొక పరిపూర్ణతను, గౌరవ మర్యాదలను, ప్రయోజనాన్ని చేకూర్చే ఏ వృత్తినైనా ఎంచుకునే స్వేచ్ఛ ప్రతి వ్యక్తికీ ఉండాలనే అంశాన్ని అంబేద్కర్ నొక్కి చెప్పారు. శూద్రులకు ఏ విధమైన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, విద్యాపరమైన హక్కులు దక్కరాదని ఉద్దేశ్య పూర్వకంగానే చాతుర్వర్ణ వ్యవస్థను రూపొందించారని, అందువల్ల అది ఏమంత అనుల్లంఘనీయం కాదని అంబేద్కర్ గట్టిగా వాదించారు.

అంబేద్కర్ మనువును, మనువు ఏర్పరచిన హైందవ సామాజిక వ్యవస్థను అతి తీవ్రంగా విమర్శించారు. మనువు సిద్ధాంతాలను ఆయన పూర్తిగా తెగనాడడమే కాక, వాటిని తృణీకరించారు. అంబేద్కర్ ఇలా రాశారు : "సామాజిక హక్కులకు సంబంధించి మనుస్మృతికన్నా హీనమైన న్యాయసూత్రాలు మరొకటిలేవు. సామాజిక అన్యాయం గురించి ఎక్కడ, ఏ సంఘటనను పేర్కొన్నా అది మను సూత్రాల ముందు వెలవెలబోతుంది'.[5]

సామాజిక వ్యవస్థీకరణకు మనువు ప్రతిపాదించిన పథకాన్ని తీవ్రంగా విమర్శిస్తూ 'అసలీమనువు ఎవర'ని ప్రశ్నిస్తారు అంబేద్కర్. సమాజాన్ని ఇలా ఏమాత్రం గాలి కూడా చొరబడని విభాగాలుగా విభజించే ఆగత్యం ఏమొచ్చింది? ప్రజలకు అటువంటి

4. పి. హెచ్. ప్రభు : 'హిందూ సోషల్ ఆర్గనైజేషన్', పాపులర్ ప్రకాశన్, బొంబాయి 1963
5. బి.ఆర్. అంబేద్కర్ 'ఎన్నిహిలేషన్ ఆఫ్ కేస్ట్' (కుల నిర్మూలన) పేజి : 47

అమానుషం, అనాగరికమైన సూత్రాలను నిర్దేశించే అధికారం అతనికి ఎవరు ఇచ్చారు? ప్రజలు అటువంటి ప్రజాస్వామ్య విరుద్ధ, అశాస్త్రీయ, అసంబద్ధమైన సూత్రాలను ఎలా అంగీకరించారు? అటువంటి మతిమాలిన వ్యవస్థకు ఎలా బలైపోయారు?

ఉదారవాద సిద్ధాంతాలను సమర్థించే అంబేద్కర్, మనిషి పుట్టుకతోనే స్వతంత్రుడని, పరిపాలకుల అధికారాన్ని చట్టాలను ప్రశ్నించే అధికారం ప్రతి ఒక్కరికీ వుందని వాదిస్తారు. శూద్రులు ఇంతటి అమానుషమైన మను సూత్రాలను అంగీకరించి, దోపిడీ, నిరంకుశత్వాలతో కూడిన, ఈ సామాజిక వ్యవస్థలో భాగం అయినందువల్లనే, అదొక విషవలయంగా మారి శూద్రులను భూమిపై దౌర్భాగ్యస్థితికి తీసుకు పోయిందని అంబేద్కర్ వ్యాఖ్యానించారు. ఇంకా ఏమంటారంటే.

'చాతుర్వర్ణ వ్యవస్థ కారణంగా భారతీయ సమాజంలోని నిమ్నజాతులు, కులాలు ప్రత్యక్ష చర్య తీసుకొనలేని విధంగా నిర్వీర్యమైపోయాయి.[6]

మనుధర్మశాస్త్రం, వంటి అశాస్త్రీయమైన బ్రాహ్మణుల సూత్రాలకు గల చట్టబద్ధత అంబేద్కర్ మనస్సును కలచివేసింది. అవే ఆలోచనలు మస్తిష్కాన్ని తొలుస్తుండగా ఆయన "శూద్రులు ఎవరు? భారతీయ ఆర్యసమాజంలో చతుర్థ వర్ణంగా వారెలా ఆవిర్భవించారు?" అనే గ్రంథం రచించారు. తానీ గ్రంథ రచన ఎందుకు చేయ వలసి వచ్చిందో ముందు మాటలో వివరిస్తూ "తామిప్పుడున్న స్థితికి ఎలా వచ్చారో తెలియక, చెప్పేవారు లేక, అజ్ఞానంతో కొట్టుమిట్టాడుతున్న శూద్రుల కోసం ఈ గ్రంథ రచన చేపట్టాను. శూద్రులు మాత్రమే చతుర్వర్ణాలను నామరూపాలు లేకుండా చేయగలరు. ఆ పవిత్ర కార్య నిర్వహణకు, శూద్రులను విద్యావంతులుగా తీర్చిదిద్ది, తయారు చేయాల్సిన అవసరాన్ని నేను గుర్తిస్తున్నాను.[7]

డాక్టర్ అంబేద్కర్ నాలుగు వర్ణాల వ్యవస్థను ఖండిస్తూ ఆర్యుల సమాజంలో మూడే వర్ణాలు ఉండేవని ప్రతిపాదించారు. (త్రయివర్ణ) శూద్రులు క్షత్రియ వర్ణంలో ఒక భాగమే తప్ప ప్రత్యేక వర్ణం కాదు. అయితే శూద్రులు ఒక వర్ణంగా ఎలా ఏర్పడ్డారనేది వివరిస్తూ ఆయన ఇలా రాశారు.

శూద్ర పరిపాలకులకు (రాజులకు) బ్రాహ్మణులకు మొదటి నుంచీ పడేది కాదు. వీరి పాలనలో బ్రాహ్మణులు ఎన్నో అవమానాలకు, నిరంకుశత్వానికి బలవుతూ వుండేవారు. అందుచేత శూద్రులపై కక్షతో బ్రాహ్మణులు వారికి 'యజ్ఞోపవీతం (పవిత్ర సూత్రం) వేసుకునే హక్కు లేకుండా చేశారు. యజ్ఞోపవీతం ఉన్నత సామాజిక, ఆర్థిక స్థాయికి సంకేతంగా వుండేది. యజ్ఞోపవీతం ధరించే హక్కు కోల్పోయిన శూద్రులు సామాజికంగా

6. బి.ఆర్. అంబేద్కర్ 'ఎన్హిలేషన్ ఆఫ్ కేస్ట్స్' (కుల నిర్మూలన) పే. 48
7. బి.ఆర్. అంబేద్కర్ హూవర్ శూద్రాస్ ('శూద్రులు ఎవరు?') పేజి 13, 14

పతనమై నాల్గవ వర్ణంగా అవతరించారు. తన ఈ సిద్ధాంతానికి మద్దతుగా అంబేద్కర్ "పురుషసూక్తం, శత పథ, తైతిరీయ బ్రాహ్మణాదులను" ఉదహరించారు. అంతేకాక పాశ్చాత్యులైన మాక్స్‌ముల్లర్, మార్క్ వెబర్‌ల రచనలను కూడా ఎత్తిచూపుతూ "ఈ గ్రంథాలు అన్నింటిలోనూ మూడు వర్ణాల ప్రసక్తి మాత్రమే ఉందని ఈ నాల్గవ వర్ణం క్షత్రియ, బ్రాహ్మణ వర్ణాల మధ్య వైరం కారణంగా ఏర్పడినదని, తన వాదనను కొనసాగించారు.

"శూద్రరాజైన 'సుదాసు' బ్రాహ్మణ ఋషి అయిన 'వశిష్టు'ల మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణలు జరిగినట్లు ప్రత్యక్ష ఆధారాలు ఉన్నాయి".[8] క్షత్రియులకు, బ్రాహ్మణులకు నడుమ సాగిన వైరానికి కారణాలను డాక్టర్ అంబేద్కర్ ఇలా పేర్కొన్నారు.

1. బహుమతులను అందుకునే (దానాలు) హక్కు బ్రాహ్మణులకే ఉండడం.
2. వేదాలు బోధించే హక్కు
3. బలులు ఇచ్చే (యజ్ఞాలు, క్రతువులు) సమయంలో ఆధ్వర్యం వహించే హక్కు.

క్షత్రియులతో జరిగిన ఈ జీవన పోరాటంలో సామాజిక, ఆర్థిక స్థాయిని కోల్పోయిన బ్రాహ్మణులు వాటిని తిరిగి పొందేందుకు ఎంతో పకడ్బందీగా, ఒక పథకం ప్రకారం వ్యవహరిస్తూ క్షత్రియులకు 'ఉపనయనం' చేసుకునే హక్కు, 'యజ్ఞోపవీతం' ధరించే హక్కు లేకుండా చేసారు అని అంబేద్కర్ అంటారు. "శూద్రులపై ప్రతీకారం తీర్చుకోవడానికి ఉపనయనం చేసుకునే హక్కు లేకుండా చేయడం ఒక పదునైన అస్త్రంగా బ్రాహ్మణులు కనిపెట్టారు. అది అణుబాంబుకన్నా శక్తివంతమైంది. నిజంగా అది బ్రాహ్మణుల భాషలో చెప్పాలంటే, అది శూద్రుల తెరువును స్మశానంగా మార్చింది.[9]

క్షత్రియులే దేశాన్ని పాలించిన మొదటి పరిపాలకులని అంబేద్కర్ వాదించారు. ఈ క్షత్రియ రాజులు బ్రాహ్మణులను హింసించి, అవమానాల పాలు చేసారు బ్రాహ్మణులు 'దైవత్వం' 'అమరత్వం' అనే భావనలను వ్యాప్తిచేసి క్షత్రియులపై ప్రతీకారం తీర్చుకోనారంభించారు. క్రమంగా ఇవి మతపరమైన విశ్వాసాలుగా ప్రబలి, చివరికి పవిత్ర సూత్రాలుగా పరిణమించాయి. బ్రాహ్మణులు శూద్రులను క్షమించలేకపోయారు. అంతులేని పగతో వారు శూద్రుల వంశంలోని వారిని, వారి సంతతిని వేధించడం కొనసాగించారు.[10] అనేది అంబేద్కర్ స్థిరంగా వెలిబుచ్చిన అభిప్రాయం.

క్షత్రియులను శిక్షించడానికి బ్రాహ్మణులు కుతంత్రంతో 'వేరుచేయడం' 'నిషేధించడం' వంటి సామాజిక సూత్రాలను కల్పించారు. ఈ సూత్రాలను క్రోడీకరించడానికి "మను" అనేవానిని బ్రాహ్మణులు సృష్టించారు. ఈ సూత్రాలే బ్రాహ్మణులను

---

8. బి.ఆర్. అంబేద్కర్ "శూద్రులు ఎవరు"? పేజి : 156 - 57
9. అదే గ్రంథం పే : 156 - 57
10. అంబేద్కర్ "శూద్రులు ఎవరు"? పే. 236

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2622**

* * *